


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 225 | గురువారం 05 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఆందోళనలతో ఆరంభం

## - ఉభయసభల్లోనూ ప్రతిపక్షాల ఆందోళనలు

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం



లోక్‌సభ బుధవారం ఉదయం ప్రశ్నోత్తరాలతో ప్రారంభమైంది. అమెరికా, ఇయులతో వాణిజ్య ఒప్పందాల గుట్టు విప్పాలంటూ ప్రతిపక్షాల సభ్యులు ఆందోళనను కొనసాగించడంతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే స్పీకర్ ఒం బిర్లా మధ్యాహ్నం 12.00 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత తిరిగి సభ సమావేశమైనా ప్రతిపక్షాలు తమ ఆందోళనను విరమించుకోలేదు. ఈ నేపథ్యంలోనే తన ముందుకు వచ్చిన వాయిదాల తీర్మానాలన్నిటినీ స్పీకర్ తిరస్కరించి..సభా వ్యవహారాలను కొనసాగించారు. ప్రతిపక్షాల నినాదాలు, అధికార పక్ష సభ్యుల నుంచి ప్రత్యారోపణలతో

- మిగతా 2లో..

# పీఎం మోడీకి 'నరవాణే' రాసిన బుక్ అందజేస్తా

## - ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

హైదరాబాద్ -సూర్య వాస్తవం



మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ రాసిన పుస్తకాన్ని పీఎం మోడీకి ప్రదానం చేస్తానని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంట్‌లో దేశ భద్రత గురించి మాట్లాడేందు బీజేపీ సర్కార్ భయపడుతుందని ఆరోపించారు. 2020లో చైనాతో సరిహద్దు వివాద సమయంలో ఆర్మీని ఒంటరిగా బీజేపీ సర్కార్ ఎలా వదిలేసిందో మోడీజీ తెలుసుకుంటారని బుధవారం ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌కు ప్రధాని మోడీ వస్తే ఆయన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకాన్ని అందజేస్తానని, ఈ బుక్ ప్రతిపక్ష వ్యక్తులు, విదేశాలకు చెందిన రైటర్ రాసింది కాదని, సదురు బుక్ రచయిత భారత్ కు చెందిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ రాసిన పుస్తకమని చెప్పారు. కానీ ఈ బుక్ తెలిపిన అంశాలను కేంద్ర మంత్రివర్గం అంగీకరించడంలేదని, సదురు పుస్తకం ఉనికిలో లేదని వింతండ వాదం చేస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. చైనాకు చెందిన యుద్ధ ట్యాంకర్లు

- మిగతా 2లో..



## ఎన్‌హెచ్ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- ఏపీలో తమ నేతలపై దాడులంటూ ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు
- మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, దళిత కార్యకర్త హత్యపై విచారణకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆరోపణ
- తమ ఫిర్యాదుపై కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపిన వైసీపీ నేతలు
- ఏపీకి నిజనిర్ధారణ కమిటీని పంపే అవకాశం ఉందని వెల్లడి

2లో

# మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు...

- కార్యాచరణ సిద్ధం చేయాలన్న సీఎం చంద్రబాబు
- వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశం
- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్పులోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్



అమరావతి -సూర్య వాస్తవం

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామిక వేత్తలుగా (మైక్రో ఎంట్రప్రెన్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక

- మిగతా 2లో..



## అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్...

- కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
- టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
- తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

2లో



## నేడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక భేటీ

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?:

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్
- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం
- బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు



హైదరాబాద్ -సూర్య వాస్తవం

"భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగ చాటుగా విన్న సన్నాసివి, నువ్వెలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. కొంతమంది 'జాతిపిత'ను విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను

- మిగతా 2లో..



## బూతుల నేతలకు పరామర్శలా?

- జగన్ గుంటూరు పర్యటనపై టీడీపీ నేతల ఎదురుదాడి
- అంబటి కుటుంబాన్ని పరామర్శించడం ఓ డ్రామా అంటూ విమర్శలు
- బూతులు మాట్లాడిన వారిని సమర్థించడం జగన్‌కు తగదని హితవు
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సవాల్
- తిరుపతి లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందనడం పచ్చి నిజం అని ఉద్ఘాటన

అమరావతి -సూర్య వాస్తవం

వైసీపీ అధినేత జగన్ తీరుపై అధికార తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుంటూరులో అంబటి రాంబాబును పరామర్శించేందుకు జగన్ చేసిన పర్యటనను ఒక డ్రామాగా

- మిగతా 2లో..

# పీఎం మోడీకి 'నరవాణే' రాసిన బుక్ అందజేస్తా

(మొదటి పేజీ తరువాయి)

భారత్ భూభాగంలోకి చొచ్చుకొచ్చిన సమయంలో..బీజేపీ ప్రభుత్వ నిర్ణయం కోసం ఆర్మీ అధికారులు వేచి చూడగా..మీకు ఏది అనిపిస్తే అదే చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్మీని ఒంటరిగా వదిలేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఆర్మీకి అండగా ఉండాల్సి పోయి జవాన్ల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆరోపించారు.

# మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు...

(మొదటి పేజీ తరువాయి)

పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.60 కోట్ల సాస్కీ (ూాూాఖ×) నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్...

**గుంటూరు -సూర్య వాస్తవం**

గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపై టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది. బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను కలిసి ఫిర్యాదు అందజేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడులతో పాటు, దళిత కార్యకర్త హత్యకు సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించింది. టీడీపీ శ్రేణులు పథకం ప్రకారమే ఈ దాడులకు పాల్పడ్డాయని, ప్రతిపక్ష నేతలను భౌతికంగా అంతమొందించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఆధారాలుగా అందజేశారు. సమావేశం అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, మాజీ మంత్రులపై పెట్రోల్ బాంబులతో దాడికి యత్నించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆదిమూలపు సురేష్ విమర్శించారు. కొందరు నేతలు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. తమ ఫిర్యాదుపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారని వైసీపీ నేతలు తెలిపారు. ఏపీ డీజీపీ నుంచి నివేదిక కోరడంతో పాటు, వాస్తవాలను తెలుసుకునేందుకు ఒక నిజనిర్ధారణ బృందాన్ని రాష్ట్రానికి పంపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఈ బృందంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి, మాజీ మంత్రులు తదితరులు ఉన్నారు. హత్యకు గురైన దళిత కార్యకర్త సల్మాన్ సోదరుడు కూడా తమ గ్రామంలో శాంతిని కాపాడాలని కమిషన్‌ను కోరారు.

# ఆందోళనలతో ఆరంభం

(మొదటి పేజీ తరువాయి)

సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనగా..ఆ గందరగోళం మధ్యనే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ భారత్ -- అమెరికా ఒప్పందం గురించి ప్రసంగించారు. ఒప్పందం కాలక్రమణికను వివరించిన ఆయన ఒప్పందం సమయంలో వ్యవసాయం, డెయిరీ వంటి కీలక రంగాలకు ముప్పు వాటిల్లకుండా విజయవంతంమైన సంప్రదింపులు సాగించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మధ్య టెలిఫోన్ సంభాషణల ఫలితంగా అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గించిందని, ఇది పోటీ దేశాలతో పోల్చితే తక్కువ అని పేర్కొన్నారు. దీనివల్ల భారత ఎగుమతులకు మేలు జరుగుతుందని తెలిపారు. అమెరికాకు మోడీ సర్కార్ లొంగిపోయిందని, ట్రంప్‌నకు మోడీ మోకరిల్లారంటూ ఘాటు విమర్శలతో ప్రతిపక్షాల సభ్యులు నినాదాలు హోరెత్తించారు. దీంతో సభను స్పీకర్ మధ్యాహ్నం 2కు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో తన ప్రసంగాన్ని గోయల్ కొనసాగించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం వివరాలను ఇంకా పూర్తిస్థాయిలో ఖరారు చేయాల్సివుందని, ఇందుకోసం మరిన్ని సమావేశాలు నిర్వహించాల్సివుందని చెప్పారు. ఒప్పందం ఖరారయ్యాయక ఆ వివరాలను బహిరంగ పరుస్తామని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఇంధన, విమానయానం, డేటా సెంటర్లు వంటి కీలక రంగాలపై దృష్టి సారించాల్సివుందని ఆయన అన్నారు. ఆ తర్వాత కృష్ణ ప్రసాద్ టెనెట్టి అధ్యక్షతన సభ ప్రారంభం కాగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగించారు. మాజీ సైనికాధికారి జనరల్ ఎంఎం నరవాణే పుస్తకంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వాదనలను బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఖండిస్తూ గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా ప్రచురితమైన పలు పుస్తకాలను ప్రస్తావించారు. దీంతో సభలో మళ్లీ తీవ్ర గందరగోళం నెలకొనడంతో సభ సాయంత్రం 5 గంటలకు వాయిదా పడింది. తర్వాత కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభ గురువారానికి వాయిదా పడింది. అటు పెద్దల సభలోనూ గందరగోళ వాతావరణమే కొనసాగింది. రాజ్యసభ కార్యాకలాపాలు జీరో అవర్‌తో ప్రారంభమైంది. ఒకవైపు పార్లమెంటు నడుస్తుండగా మరోవైపు విధానపరమైన అంశాలపై పార్లమెంటు వెలుపుల మీడియా సమావేశంలో కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయాల్ మాట్లాడారని, ఇది నిబంధనలకు విరుద్ధమని రాజస్తాన్‌కు చెందిన ఎంపీ ప్రమోద్ తివారీ అన్నారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ స్పందిస్తూ సంబంధిత మంత్రి ప్రకటన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ భారత్, అమెరికా వాణిజ్యం ఒప్పందంపై ప్రసంగించారు. అయితే ఇక్కడ సభ నడుస్తుంటే బయట మీడియాతో ఎందుకు మాట్లాడారంటూ డిఎంకె ఎంపి తిరుచ్చి శివ నిలదీశారు. దీంతో మళ్లీ సభలో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ కొనసాగింది. గోయల్‌కు ఆరోగ్యం సరిగా లేదని, లోక్‌సభలో మాట్లాడే అవకాశం రాకపోవడంతోనే మీడియాతో మాట్లాడరని రాజసభ సభానాయకుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా చెప్పుకొచ్చారు.

**సామాజిక న్యాయాన్ని విస్మరించారు : ఖర్గే**

రాష్ట్రపతి ప్రసంగంలో చాలా అంశాలను ప్రస్తావించకుండా మౌనం వహించారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే విమ ర్శించారు. సామాజిక న్యాయం, మత సామరస్యం, రాజ్యాంగ సంస్థలపై దాడి, ఆర్థిక వ్యవస్థ , వ్యవసాయ సంక్షోభాలపై ప్రస్తావనే లేదని ఆయన వాపోయారు. కార్మికుల పోరాటాలు, విదేశాంగ విధానాల్లో లోపాలు కూడా తీవ్రంగా ఉన్నా పట్టించుకోలేదన్నారు. బిజెపి ప్రభుత్వ హాయంలో మహిళలకు కేవలం ఓటు బ్యాంకుగా మార్చేశారని, వారికి ఇప్పటికైనా రిజర్వేషన్లు ఎందుకు అమల్జేయడం లేదని ప్రశ్నించారు.

# కేసీఆర్.. నువ్వేలా జాతిపిత అవుతావు?:

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు. లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వేలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు. తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్‌వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం**

సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# బూతుల నేతలకు పరామర్శలా?

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు... జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

**పరామర్శ పేరుతో డ్రామా: అచ్చెన్నాయుడు**

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "అసభ్యంగా బూతులు మాట్లాడిన నేతలను దండించాల్సింది పోయి, పరామర్శ పేరుతో జగన్ డ్రామాలు చేస్తున్నారు. తాడేపల్లి నుంచి గుంటూరుకు 34 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో చేరుకోవచ్చు. కానీ, మునిగిపోతున్న వైసీపీని కాపాడుకునే విఫల ప్రయత్నంలో భాగంగా జగన్ ఈ ప్రయాణాన్ని 9 గంటల పాటు సాగదీశారు. తిరిగి మాత్రం అరగంటలోనే వచ్చేశారు. ఇది ప్రజాబలం లేక టీవీ సీరియల్ మాదిరి సాగదీసిన యాత్ర" అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నాయకులు అంబటి ఇంటికి వెళ్లి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తే, దానిని దాడిగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఖండించారని, హింసా రాజకీయాలకు తమ ప్రభుత్వంలో తావులేదని స్పష్టం చేశారు. "గత ఐదేళ్ల జగన్ జంగిల్ రాజ్ పాలనను చూసే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడాలంటే రోడ్లపై కాదు, దమ్ముంటే అసెంబ్లీకి రండి" అని జగన్‌కు సవాల్ విసిరారు.

**అరాచకానికి బీజం వేసింది జగనే: వర్ల రామయ్య**

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. "గత ఐదేళ్లు రాష్ట్రాన్ని అరాచకమయం చేసి, ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది" అని తీవ్రంగా ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో జంగిల్ రాజ్‌కు బీజం వేసిందే జగన్ అని ఆరోపించారు.

అంబటి రాంబాబు లాంటి వ్యక్తిని సౌమ్యుడని కితాబివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో చంద్రబాబును ఇంటి గేటుకు తాళ్లు కట్టి అడ్డుకోవడం, మాచర్లలో టీడీపీ నేతలపై హత్యాయత్నం, అచ్చెన్నాయుడిని అక్రమంగా అరెస్టు చేయడం వంటివి జంగిల్ రాజ్ కాదా అని ప్రశ్నించారు. కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమా వంటి నేతలపై అక్రమ కేసులు బనాయించి వేధించారని గుర్తుచేశారు. చంద్రబాబు ఇంటిపై దాడికి తెగబడిన జోగి రమేశ్ ను మంచివాడని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**11 మందితో అసెంబ్లీకి రండి: దీపక్ రెడ్డి**

సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. "వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీకి వెళ్లినట్లు ఉంది జగన్ తీరు" అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో గన్నవరం టీడీపీ ఆఫీసును తగలబెట్టడం, పట్టాభి ఇంటిపై దాడి చేసి మహిళలను భయభ్రాంతులకు గురిచేయడం, ఎంపీ రఘురామకృష్ణరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వంటివి జంగిల్ రాజ్ కాదా? అని నిలదీశారు. "11 మంది సభ్యులు మీకు ఒక క్రికెట్ టీమ్ లాంటి వారు. అందుకే మీకు 'నెంబర్ 11 సైకో టీమ్' అని పేరు పెట్టాం. ఈ నెల 11న, 11 గంటలకు అసెంబ్లీకి వచ్చి కనీసం 11 నిమిషాల పాటు 11 ప్రశ్నలు అడిగే ధైర్యం ఉందా?" అని జగన్‌కు సవాల్ విసిరారు.

**లడ్డూ నెయ్యిలో కల్తీ నిజం: అశోక్ బాబు**

మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ.. తిరుపతి లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందనేది పచ్చి నిజమని స్పష్టం చేశారు. 2024 జులై 16న ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్టులో బీఫ్ ఫ్యాట్ (ఆవు/ఎద్దు కొవ్వు), లార్డ్ (పంది కొవ్వు) ఉన్నట్లు స్పష్టంగా ఉందని తెలిపారు. వైసీపీ నేతలు టెక్నికల్ అంశాల పేరుతో దీన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని వైసీపీకి సవాల్ విసిరారు. జగన్ రిపోర్టులు చదవకుండా మాట్లాడటం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.

# నేడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక భేటీ

**అమరావతి: -సూర్య వాస్తవం**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్ ఈరోజు కీలక భేటీకి సిద్ధమయ్యారు.

తాజా రాజకీయ పరిణామాలతో పాటు తిరుపతి లడ్డూ వివాదం ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉందని సమాచారం.

అంతేకాకుండా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, కేబినెట్ విస్తరణ అంశాలపై కూడా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# సంపాదకీయం



## అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ పైచేయి

భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి దేశాలతో వరుసగా కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలతో భారత్ తన ఆర్థిక వ్యూహాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ముఖ్యంగా అమెరికాతో కుదిరిన తాజా చారిత్రక వాణిజ్య ఒప్పందం భారత్ ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ప్రపంచ స్థూల దేశీయ ఉత్పత్తిలో సగానికి పైగా వాటా కలిగిన దేశాలతో భారత్ ప్రస్తుతం వాణిజ్య బంధాలను కలిగి ఉండటం ఇక్కడ గుర్తించాల్సిన విషయం. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే రెండు కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా దేశం తన వ్యూహాత్మక దౌత్యాన్ని అనుసరిస్తోంది. భారత్, అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కు అంగీకారం జరిగిన తరువాత రష్యా చమురు కొనుగోలు హాట్ టాపిక్ అవుతోంది. అయితే రష్యా ముడి చమురును కొనడం పూర్తిగా ఆపివేయడం వల్ల ఇండియాకు సమస్యలు ఏర్పడవచ్చు. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఫిబ్రవరి 3 తన నివేదికలో, భారత్ ఇటీవల నెలల్లో రష్యా నుండి ముడి చమురును కొనడం క్రమంగా తగ్గించిందని పేర్కొంది. అందుకు అమెరికానే కారణం అని తెలిసిందే. అయితే పూర్తి కొనుగోళ్లను ఒక్కసారిగా నిలిపివేస్తే ఆర్థికాభివృద్ధికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇది దేశంలో సరఫరా లోటుకు కారణంగా మారవచ్చు. చమురు ధరలు పెరిగి ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపవచ్చు అని కొందరు నిపుణులు అంచనా వేశారు. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటి. అమెరికాతో డీల్ కోసం భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. రష్యా నుంచి కాకుండా ఇతర దేశాల నుంచి చౌక ధరకు ముడి చమురు కొనడం సవాల్‌గా మారనుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ధరల పెరుగుదలకు కారణం అవుతుందని, భారత్ వంటి అతిపెద్ద దిగుమతి చేసుకునే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉందని మూడీస్ స్పష్టంగా పేర్కొంది. ఆర్థికాభివృద్ధిలో ఇబ్బందులను నివారించడానికి భారతదేశం వెంటనే అన్ని రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపివేసే అవకాశం లేదని ఏజెన్సీ తెలిపింది. అమెరికా భారత వస్తువులపై టారిఫ్ 50 శాతం నుండి 18 శాతానికి తగ్గించిన వాణిజ్య ఒప్పందం కోసం వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ త్వరలో రష్యా చమురును కొనడం ఆపివేస్తుందన్నారు. ఇకనుంచి వెనిజులా నుండి ఎక్కువ చమురును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. భారత్ అమెరికా నుండి 500 బిలియన్ డాలర్లకు పైగా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని, ఇందులో ముడి చమురు కూడా ఉంటుందని ట్రంప్ అన్నారు. అయితే, ప్రధాని మోదీ మాత్రం టారిఫ్ తగ్గించడంపై మాత్రమే మాట్లాడారు. కానీ రష్యా చమురును ఆపివేయడం గురించి స్పష్టత ఇవ్వలేదు. రష్యా చమురు కొనుగోలు కారణంగా విధించిన అదనపు 25 శాతం పెనాల్టీ సుంకాన్ని తొలగించారని, అలాంటి కొనుగోళ్లను ఆపివేయడానికి భారత్ అంగీకరించిందని వైట్ హౌస్ అధికారి పేర్కొన్నారు. అయితే, మూడీస్ విశ్లేషణ ప్రకారం, భారత్ ఈ మార్పును నెమ్మదిగా అమలు చేస్తుంది, ఎందుకంటే తక్షణ మార్పు భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ ఒప్పందం ఆభరణాలు, రత్నాలు, టెక్స్‌టైల్ వంటి రంగాలలో భారత ఎగుమతులకు ప్రయోజనం చేకూరుస్తుంది, ఎందుకంటే అమెరికా భారత్‌కు అతిపెద్ద ఎగుమతి మార్కెట్. డీల్ ప్రకటన తర్వాత, స్టాక్ మార్కెట్లో జోరు కనిపించింది. నిఫ్టీ దాదాపు 3 శాతం పెరగగా, రూపాయి బలపడి డాలర్‌కు 90.40 వద్దకు చేరుకుంది. భారత్ వాణిజ్య శాఖ గడిచిన 12 నెలల్లో అత్యంత చురుగ్గా వ్యవహరించింది. అమెరికాతో కుదిరిన తాజా ఒప్పందానికి కొద్ది రోజుల ముందే భారత్, యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేసింది. ఒకే సంవత్సరంలో ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక శక్తులతో కుదుర్చుకోవడం భారత ఆర్థిక చరిత్రలో ఇదే తొలిసారి. వీటితోపాటు బ్రిటన్, ఓమన్, న్యూజిలాండ్‌తో కూడా భారత్ వాణిజ్య ఒప్పందాలను పూర్తి చేసుకుంది. ఈ ఐదు దేశాలు సహా భారత్‌కు చెందిన మొత్తం జీడీపీని లెక్కిస్తే అది ప్రపంచ మొత్తం జీడీపీలో సుమారు 50 నుంచి 55 శాతం వరకు ఉంటుంది. కేవలం భారత్, యూరోపియన్ యూనియన్ వాటానే ప్రపంచ జీడీపీలో 25 శాతంగా ఉంది. గణాంకాలు అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ ఎదుగుతున్న శక్తిని స్పష్టం చేస్తున్నాయి. ఈ ఒప్పందం భారత్‌కు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్ వియత్నాం, థాయ్‌లాండ్‌లతో పోలిస్తే గొప్ప పోటీతత్వాన్ని కల్పించనుంది. ప్రస్తుతం అమెరికా విధించిన కొత్త నిబంధనల ప్రకారం... బంగ్లాదేశ్‌పై 20 శాతం, వియత్నాం 20 శాతం, థాయిలాండ్‌పై 19 శాతం టారిఫ్‌లు ఉన్నాయి. కానీ భారత్‌కు ఇది కేవలం 18 శాతానికి తగ్గడం వల్ల అమెరికా మార్కెట్‌లో భారతీయ వస్తువుల ధరలు తగ్గి గిరాకీ పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ప్రథమ స్థానంలో ఉండగా, యూరోపియన్ యూనియన్ ద్వితీయ స్థానంలో ఉంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో నాల్గో అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా ఉంది. బ్రిట్ కూడా టాప్ -5 ఆర్థిక వ్యవస్థల జాబితాలో కొనసాగుతోంది. ఈ ప్రభావవంతమైన ఆర్థిక శక్తులన్నీ ఇప్పుడు భారత్‌తో దృఢమైన వాణిజ్య బంధాన్ని కలిగి ఉన్నాయి. ప్రపంచ మొత్తం వాణిజ్యంలో ఈ కూటమి వాటా 38 నుంచి 40 శాతం వరకు ఉన్నట్టు లెక్కలు చూస్తున్నాయి. ఇవే కాకుండా, భారత్ ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా, ఆసియాన్ దేశాలు, సార్క్ దేశాలు, మారిషస్, యూఏఈ , ఆస్ట్రేలియా వంటి దేశాలతో ప్రాంతీయ, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కలిగి ఉంది. తాజా ఒప్పందాలతో భారత తయారీ రంగం సేవా రంగానికి అంతర్జాతీయ మార్కెట్లు భారీగా అందుబాటులోకి రానున్నాయి. భారత్ తన వాణిజ్య విధానాల్లో చూపిస్తున్న ఈ దూకుడు ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చైనా వంటి దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న పాశ్చాత్య దేశాలకు భారత్ ఇప్పుడు ఒక నమ్మకమైన, బలమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. సుంకాల తగ్గింపు వ్యూహాత్మక భాగస్వామ్యాలు, స్థిరమైన ఆర్థిక వృద్ధి భారత్‌ను త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా నడిపిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదని నిపుణులు అంటున్నారు.

# బలహీనవర్గాలకు వికసిత భారత్‌లో చోటుందా ?

డా. ముచ్చుకోట సురేష్ బాబు



**అనంతపురం - సూర్య వాస్తవం:** వికసిత్ భారత్ బడ్జెట్ అని చెప్ప బడుతున్న ఈ బడ్జెట్‌లో ఓబిసి, ఎస్సి ఎస్టీ మైనారిటీలకు ఎలాంటి స్థానం లేదు. ఇది సామాన్య ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించి, కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే రూపొందించ బడింది. యువత, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారుల గురించి ఒక్క మాట కూడా లేదు. ఉపాధి గురించి లేదు, వ్యవసాయం గురించి లేదు, చిన్న వ్యాపారాల గురించి లేదు. ఉత్పత్తి కులాల ఊపిరి తీసేదిగా ఉంది. బడ్జెట్ సామాన్య ప్రజలపై భారంగా మారుతుంది. చరిత్రలోనే అత్యంత దారుణమైన బడ్జెట్లలో ఇది ఒకటిగా నిలిచిపోతుంది. ఇది ధనవంతుల కోసం, సంపన్నుల కోసం, భారీ డేటా సెంటర్ల నిర్మాణం కోసం రూపొందించిన బడ్జెట్, సామాన్య భారతీయుల కోసం కాదు. ఉపాధి సృష్టిని ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది. యువత ఆశలేని స్థితిలోకి నెట్టబడుతోంది. ప్రజల జేబులో డబ్బు లేకపోతే, బుల్లెట్ రైళ్లలో వారు ఎలా ప్రయా ణిస్తారు? విద్యా బడ్జెట్‌ను కుదించారు. స్కాలర్‌షిప్‌లను తగ్గిం చారు. అంచున ఉన్న వర్గాల విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టారు. ప్రజలు సంతోషంగా, భద్రంగా ఉన్నప్పుడే ఆత్మనిర్భర్ భారత్ సాధ్యమవుతుంది కానీ వారి హక్కులను లాక్కుంటూ కాదు. యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ నారెగ ద్వారా హామీ ఇచ్చిన ఉపాధి హక్కును ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రైతుల హక్కులను కూడా క్రమంగా హరించేస్తుంది. ఉపాధి హక్కుని దూరం చేసిన ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడే అర్హత ఎలా ఉంటుంది? ఉపాధి భద్రతను పునరుద్ధరించకుండా, రైతుల హక్కులు కాపాడకుండా, శ్రమ గౌరవాన్ని నిర్ధారించకుండా ఇలాంటి నినాదాలు ఖాళీ మాటలు గానే మిగిలిపోతాయి. ఇది సామాన్య ప్రజల బడ్జెట్ కాదు. ఇది కొద్దిమంది ప్రత్యేక వ్యక్తుల కోసమే రూపొందించబడింది. వికసిత్ భారత్ అనే కథనం వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తున్నదా అనే ప్రశ్న కూడా ఇక్కడ తలెత్తు తుంది. నిజంగా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని చూసేందుకు ఎవరు అయినా గ్రామాలకు వెళ్లారా? జల్ జీవన్ మిషన్ అమల్లో విస్తృత అవినీతి, దుర్వినియోగం చోటుచేసుకున్నాయి. భారీగా ఖర్చు చేసినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు మారలేదు. ఢిల్లీలో కూర్చున్నవారికి కళ్ళున్నా కనిపించడం లేదు. గ్రామాల్లో ఏం జరుగు తుందో వారికి తెలియదు, తెలుసుకోవాలనే ఆసక్తి లేదు. కులాల పుట్టుక, జీవన శైలి, సామాజిక స్థితిగతుల గురించి ఏమాత్రం తెలియని ప్రభుత్వ పెద్దలు బడ్జెట్ రూపకల్పన చేస్తే ఇలా అఘోరి స్తాయి. బీసీ కులాల అభివృద్ధికి పాటు పడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న ప్రభుత్వాలు, ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ప్రభుత్వం విస్మరి స్తోంది. సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు - చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్- ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు-సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయలరీ షాపులతో విశ్వబ్రాహ్మణ వృత్తులు దెబ్బతిన్నాయి. ఎన్నికల సమయంలో ప్రతి దరఖాస్తుదా రునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. ఏళ్ళు గడుస్తున్నా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. బీసీ కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలసిన పథకాలు డిజైన్ చేయగలరు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదు ర్కొంటున్న సమస్యలను కింది స్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాల ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా, సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. కుల వృత్తులు-- చేతి వృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన ప్రభుత్వ పెద్దల నుంచి రావడం లేదు. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా, బీసీలకు రూ.లక్ష- రూ.2 లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ, బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. పేదలకు రుణాలు ఇవ్వడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఆకలి, అజ్ఞానం, అమాయ కత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తి స్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే తమ హక్కుల కోసం ఈ కులాలు ఉద్యమం చేయడం తప్పదు. వెనుకబడిన తరగతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి, అలాగే బడ్జెట్ కేటా యింపులు లక్ష కోట్లు తక్కువ కాకుండా బడుగుల జీవితాలు మార్చాలి. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన, అధిక ద్రవ్యో ల్బణం, గరిష్ట స్థాయికి నిరుద్యోగం, ప్రజాస్వామ్యం అణచివేత, విద్వేష రాజకీయాలు, రూపాయి విలువ భారీగా పతనం కుప్ప కూలిన ఆర్థిక వ్యవస్థ సమాజంలో విభజన దేశ భద్రతలో వైఫల్యం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సహనం, అదఃపాతాళానికి ఆర్థిక ప్రగతి అన్ని రంగాల్లో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. దేశ సంపద సృష్టించడంలో, దేశాన్ని నిర్మించడంలో వెనుకబడిన కులాల పాత్ర శ్లాఘించి తగ్గదు. ఇలాంటి వెన్నెముక కులాల సంక్షేమం విస్మరిస్తే దేశ భవిష్యత్తు అధోగతే.

## సమస్యల పరిష్కారానికి 12న జరిగే సమ్మెలో ఆటో కార్మికులు




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** ఆటో కార్మికుల డిమాండ్ల కోసం ఎంతోకాలంగా ఆటో కార్మికుల సమ స్యలు ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆరోగ్య భీమాను కల్పించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక గుత్తి రోడ్డు సర్కిల్లో ఉన్న సిఐటియు అడ్డ దగ్గర సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు తుగ్గలి రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి రవిచంద్ర హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 12న దేశవ్యాప్త సమ్మెలో అత్యధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మికుల హక్కుల కోసం 12న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించడం జరుగుతుందని కార్మికుల 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను విధించిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకుని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గుత్తి సర్కిల్లో ఉన్న ఆటో కార్మికులపై పోలీసులు చలానాల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని రెక్కాడితే కానీ డొక్కాడని ఆటో కార్మికులపై రక్షణ దళం కన్నెర్ర చేస్తే ఏం ప్రయోజనం అని ఆటో కార్మికుడు రోజువారీగా పనిచేస్తే 500 రూపాయలు వస్తుందని అలాంటిది వేలకు వేలు ఫైన్లు వేస్తే వారి జీవనంపై ప్రభావం పడుతుందని గుత్తి సర్కిల్లో ఆటోలు నడుపుకుంటున్న ఆటో కార్మికులకు కనీసం వసతి గృహాలు కూడా సరిగా లేవని దీన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. 2వేలు, 3వేలు ఫైన్లు వేస్తే వారి దిన సరి వేతనం ఐదు రోజులు పని చేయవలసి వస్తుందని అలాంటప్పుడు వారు సంపాదించిన 500 కంటే ఎక్కువ ఫైన్ ల రూపంగా కడితే వారికి పూట గడవడం కష్టమైపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఆటో స్టాండ్ కార్మికులు అంజి, దావీదు, శివకుమార్, వంశి, కుమార్, నరేష్, షావలి, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి శిక్షణకుసాగునీటి సంఘాల ప్రతినిధులు




**ఓజిలి - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా ఓజిలి మండలానికి చెందిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అమరావతిలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి బుధవారం రాత్రి బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా మండలంలోని 23 మంది సాగునీటి సంఘాల అధ్యక్షులు, 23 మంది ఉపాధ్యక్షులు రోడ్డు మార్గాన శిక్షణకు వెళ్లారు. శిక్షణా కార్యక్రమానికి బయలుదేరిన ప్రతినిధులను మండల టిడిపి అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, టిడిపి యువ లీడర్, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు యాదవ్ పార్టీ జెండాను ఊపి ఘనంగా పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాగునీటి సంఘాల ప్రతినిధులు శిక్షణ ద్వారా ఆధునిక పాలనా విధా నాలు, నీటి నిర్వహణపై అవగాహన పెంచుకొని రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. శిక్షణా కార్యక్రమం ద్వారా పొందే అనుభవం గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. అమరావతిలో జరిగే ఈ శిక్షణా తరగతులు సాగునీటి వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడతాయని, పాల్గొంటున్న ప్రతినిధులు పూర్తిస్థాయిలో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.

# గోవిందుడి కళ్యాణం అత్యంత కమనీయం

**- గోవింద నామస్మరణతో భక్తి శోభ**
**- బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం**
**- వేద పండితులచే బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు శ్రీవారి ఆశీర్వచనాలు**





**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణని ఆలయంలో బుధవారం మాఘ మాసాన్ని పురస్కరించుకొని గత వారం రోజులుగా నిర్వహి స్తున్నటువంటి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత కమనీయంగా, భక్తిశ్రద్ధలతో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కళ్యాణోత్సవం, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య, వేద మంత్రోచ్చారణలతో కనుల పండుగగా ఉభయదారులైన బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి బ్రదర్స్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన వెంకటేశ్వరునికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన గోవింద నామస్మరణ తదితర పూజ కైంకర్యాల అనంతరం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఉదయం 9:30 నిమిషాలకు ఉభయ దారులు బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులతో వెంకటరమణని కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి కళ్యాణ వేడుకలు నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేవదేవుడి సేవ నాకు కల్పించిన ఒక వరం అని, ఆ స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం భగవంతుడు కల్పించిన అదృష్టమని, మాఘ మాసంలో వెంకటే శ్వరుని కళ్యాణ మహోత్సవం రోజు భక్తాదులకు అన్నదానం నిర్వ హించడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఉభయ దారులకు అందజేసి వేద పండితులచే సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమం లో వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి, మధు, గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

**- భవిష్యత్తులో వైయస్ షర్మిలమ్మను ముఖ్యమంత్రిని చేస్తాం**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస్ లీడర్ మౌలానా నవాజ్ బియాబానీ చిష్తి ఉల్ ఖాద్రీ**

**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాలో బూత్‌స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస్ లీడర్ మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ. బుధవారం అయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిలను వారి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. మూలాన కుటుంబ సభ్యులు వైయస్ షర్మిలమ్మకు చీర సారెను అందించారు. అనంతరం మూలాన కుటుంబ సభ్యులతో వైఎస్ షర్మిలమ్మ ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలపై సమర్థవంతంగా పోరా డేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ నాయకులు దాదాగాంధీ లాంటి పార్టీ సీనియర్ నేతల అనుభవం వారి సలహాలు తీసుకొని బూత్ స్థాయి నుండి పార్టీ కమిటీ నిర్మాణాలు చేపట్టి భవిష్యత్తులో వైయస్ షర్మిలమ్మను ముఖ్యమంత్రిని చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని అయన కోరారు.





# భారత్ - అమెరికా
# వాణిజ్య ఒప్పందం భారత రైతుకు ఉరితాడు

**- ట్రంపుకు మోడీ దాసోహం**
**- రాహుల్ మైక్ కట్ చేయడం అన్యాయం, అప్రజా స్వామికం**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం ఇప్పుడు వస్తున్న వార్తల ప్రకారం, ప్రకటనల ప్రకారం అయితే అది భారత రైతుకు ఉరిత్రాడు అవుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పండించిన ఏ పంటకు గిట్టు బాటు ధర లభించక వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం అమలు అయితే అమెరికా నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే మొక్కజొన్న, సోయాబీన్,తదితర వ్యవసాయ ఉత్పత్తులు, పాడి పరిశ్రమకు చెందిన ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకాన్ని సున్నా స్థాయికి తగ్గించాల్సిన పరిస్థితి వస్తుంది. అప్పుడు అమెరికాకు చెందిన వ్యవసాయ,పాడి సంబంధమైన ఉత్పత్తులు భారత్ మార్కెట్ ను ఇబ్బడి ముబ్బడిగా ముంచేస్తాయి. వాటితో పోటీకి తట్టుకోలేక భారత రైతు పరిస్థితి మరింత దుర్భరం అవుతుందని తులసి రెడ్డి అన్నారు. భారత్ అమెరికా వాణిజ్యం వలన జౌళి, వస్త్రాలు, రత్నాభరణాలు, తోలు, పాదరక్షలు తదితర కొన్ని రంగాలకు ప్రయోజనం కలగవచ్చు కానీ వ్యవసాయ ప్రధానమైన భారత దేశంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తులసి రెడ్డి అన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతులు భారత్ నిలిపివేయాలని ట్రంపు షరతు విధించడం దుర్మార్గం.ఈ సరితకు లోబడి భారతదేశం రష్యానుంచి చమురు కొనుగోలు నిలిపివేసి, అమెరికా వెనుజులా తదితర దేశాల నుంచి కొంటె భారత ఖజానా మీద 1200 కోట్ల డాలర్ల అదనపు భారం పడుతుంది.దీనికి తోడు కాలపరీక్షకు నిలబడి ఉన్నటువంటి రష్యా భారత్‌కు దూరం అవుతుంది.భారత్ నమ్మకద్రోహం చేసినట్లు అవుతుంది. ప్రపంచంలో ఏ దేశము భారత్ ను నమ్మదు. ప్రపంచంలో భారత్ ఏకాకి అవుతుంది ట్రంప్ కు మోడీ దాసోహం కావడం దేశానికి అవమానం. ప్రపంచ శాంతి కోసం ట్రంప్ నాయకత్వం ఎంతో అవసరం.ఆయన ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతిస్తాం అని మోడీ ప్రకటించడం సిగ్గుచేటు. ఇప్పటి కైనా భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంలో పునరాలోచించాలని, భారత రైతుకు నష్టం కలగకుండా చూడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్ సభలో కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ గారిని మాట్లాడిన వ్వకుండా స్పీకర్ మైక్ కట్ చేయడం అన్యాయం, ఆ ప్రజాస్వామ్యం అని తులసి రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని,అటువంటి ప్రజాస్వామ్యం ఇటువంటి చర్య ద్వారా ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం, బిజెపి పునరాలోచించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బస్టాండ్లోకి వెళ్లారా.. ముక్కులు మూసుకోవాల్సిందే

**- అపరిశుభ్రంగా ఉచిత మూత్రశాలలు**
**- మూత్రశాలలో వాటర్ నిల్**
**- రవాణా శాఖ మంత్రి ఇలాకాలోనే అపరిశుభ్రతా అంటూ ప్రజల ఆరోపణలు**
**- డీఎం ఉన్నా ప్రయోజనం సున్నా**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందుగల ఉచిత మూత్రశాలల్లో నీటి సమస్య ఉండడం వలన బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోకి వెళితే ముక్కుపై వేలేసుకోవాల్సిందే అంటూ పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. అదేవిధంగా మూత్రశాలలకు వెళ్లేవారు ముక్కులు మూసుకోవడమే కాకుండా ఇలాంటి అపరిశుభ్రమైన చోటుకెళ్తే వ్యాధులు రాక ఏముంది అంటూ ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మూత్ర శాలల నుండి మూత్రము బస్టాండులోకి కాలువల పారుతున్న అక్కడ ఆర్టీసీ అధికారులు ఉన్నట్లా లేనట్లా అంటూ వాపోతున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బస్టాండ్ నిర్మిస్తే ప్రయాణికుల మూత్రశాలలు కూడా సౌకర్యాలు లేకపోవడంపై అంతర్యమేమిటి అంటూ పలువురు పేదవి విరుస్తున్నారు మంత్రి ఇలాకలోనే ఇలా బస్టాండ్ అపరిశుభ్రంగా ఉంటే సంబంధిత ఆర్టీసీ డిఎం ఏం చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఆర్టీసీ బస్టాండ్‌లో అపరి సుభ్రత ఉన్న మూత్ర శాలపై దృష్టి సారించి పరిశుభ్రంగా ఉంచేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

## తేనీటి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** మంగళవారం రోజు సాయంత్రం పట్టణంలోనే ఫ్రూట్స్ మండి దగ్గర గల టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు గఫార్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిచ్చిన తేనీటి విందులో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి టిడిపి సీనియర్ నాయకుడు గాజుల ఖాదరభాష, ఎస్ఎంసి చైర్మన్ అజాస్ కాన్, మొయినుద్దిన్, అత్తవుల్లా తదితరులు పాల్గొన్నారు..

## పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్‌గా భాస్కర్



**కదిరి - సూర్య వాస్తవం :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌కు తోటి సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. గతంలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న రమాదేవి పదవి విరమణ అనంతరం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ విభాగం నుండి లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రిన్సిపల్‌గా పదోన్నతి పొందారు. బుధవారం నుండి కళాశాల బాధ్యతలను స్వీకరిస్తూ విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో క్యాన్సర్ నియంత్రణ సాధ్యం

**- డాక్టర్ సుకన్య**
**- క్యాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం: ప్రిన్సిపల్ శ్రీనివాసులు**




**పులివెందుల - సూర్య వాస్తవం :** పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో కాన్సర్ నియంత్రణ సాధ్యం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ వైద్యులు డాక్టర్ సుకన్య పేర్కొన్నారు. ప్రపంచ కాన్సర్ దినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1అండ్ 2, స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిలకు కాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ప్రస్తుత కాలక్రమేణా మనిషి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు మానవాళి మనుగడ పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అని,పురుషులలోను, మహిళలలోనూ శరీరం లో వచ్చే కాన్సర్‌ల రకా లను వివరించారు. అలాగే కాన్సర్ వచ్చే మార్గాలు, కాన్సర్ గుర్తించే పద్ధతులు, కాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాన్సర్ నియంత్రణ మార్గాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్సర్ ప్రాణాంతకంగా మారుతోంది అని అందుకు కారణం మనం నిత్యం తీసుకునే జంక్ ఫుడ్, ఫాస్ట్ లే ప్రధాన కారణం అని మంచి ఆహారపు అలవాట్లను అలవరచు కోవాలన్నారు. కాన్సర్ పై అవగాహనతో కాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీ నిత, శ్రీనివాసులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పీటీఈఎల్ ట్రోఫీతో ఆర్జీయూకేటీ- ఆర్కే వ్యాలీకి జాతీయ గుర్తింపు





**వేంపల్లె - సూర్య వాస్తవం:** చెన్నై ఐఐటీ మద్రాస్‌లో నిర్వహించిన ఎన్‌పీటీఈఎల్ "ఇంటరాక్షన్ విత్ స్టార్‌లు" కార్యక్రమంలో ఈఈఈ విభాగంలో అత్యధిక ఎన్‌పీటీఈఎల్ సర్టిఫికెట్లు సాధించినందుకు ఆర్జీయూకేటీ- ఆర్కే వ్యాలీ క్యాంపస్‌కు ప్రతిష్టాత్మక ఎన్‌పీటీఈఎల్ ట్రోఫీ లభించింది. ఈ ఘనతతో విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ (అకడ మిక్స్) డా.రమేష్ దౌండ్కర్ ఎస్పీఓసీగా పాల్గొని, స్టార్ కేటగిరీలో మూడు ఎన్‌పీటీఈఎల్ స్టార్ అభినందన సర్టిఫికెట్లు అందుకున్నారు. అలాగే సీఎస్ఈ విభాగానికి చెందిన అధ్యాపకుడు సత్యానంద రామ్ నందిగం తన అకడమిక్ ప్రతిభకు గుర్తింపుగా ఎన్‌పీటీఈఎల్ స్టార్ అభినందన సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమార స్వామి గుప్త, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పెనుగొండ రవి కుమార్, ఈఈఈ విభాగాధిపతి ఏ. శ్రీకాంత్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డా. సుధాకర్ రెడ్డి, అసోసియేట్ డీన్ నవీన్ కుమార్, భాస్కరయ్య లు హర్షం వ్యక్తం చేస్తూ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

# క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

## - డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డా. ఈ.బి. దేవి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు స్క్రీనింగ్ ఎంతో ముఖ్యమని, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రమాదకారక కారణాలు, ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరం, పొగాకు, మద్యం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళల్లో సర్వైకల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్, పురుషులలో ఓరల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక



శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డా. విష్ణు మూర్తి మాట్లాడుతూ, ఎన్ సి డి కార్యక్రమాల ద్వారా జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంపై అవగాహనతో పాటు జీవనశైలి మార్పులు కూడా క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శశిభూషణ్ రెడ్డి జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఖామీా, శ్రీనివాసులు రెడ్డి, పరిపాలన అధికారి గిరిజ మనోహర్, డెమో నాగరాజులు, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, మరియు ఫ్లోరోసిస్ విభాగం ఆంజనేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ఆర్ బి ఎస్ కే మేనేజర్ రజిత, ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికల కార్యాలయ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్ర ల ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేద్దాం... అభివృద్ధి సాధిద్దాం

## - పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్ళై



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** అన్ని శాఖల అధికారులు కలిసి కట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి బాటిల్ నడిపించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై పేర్కొన్నారు. సంపూర్ణత అభియోగ 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడి గుణశేఖర్ పెళ్లై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసి ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సంపూర్ణత అభియోగ్ 2.0 ప్రవేశ పెట్టిందని ఆయన అన్నారు. ముఖ్యంగా అధికారులు అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు శుద్ధి చేసిన నీటిని అందించాలి అని మంచి పౌష్టికాహారం అందించి వారి బరువు ఎదుగుదలను గుర్తించా లన్నారు. ఎంపీడీవో రెడ్డయ్య మాట్లాడుతూ వేసవి సమీపిస్తుందని గ్రామాలలో త్రాగునీటి సమస్య రోడ్డు ఇతర సమస్యలను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. సమిష్ఠ కృషితో ప్రతి అధికారి పనిచేస్తే ఆ గ్రామము మండలం అభివృద్ధి చెందుతుంద న్నారు. అంతే కాకుండా గ్రామాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం తాగునీటి సమస్య తీర్చడం విద్యుత్తు దీపాలు అమర్చడం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు.

ఐసిడిఎస్ సిడిపిఓ జహారాభి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి పాలన ఎదుగుదలకు సమిష్టి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం మంచి భోజనంతో పాటు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం అగ్రికల్చర్ ఏ.డి ఏ.జయరాణి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అధిక సంఖ్యలో రాణించాలని ప్రతి రైతు ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులు సభ్యులు చేసుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.శోభ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఏపీఎం నిరంజన్ పశుసంవర్ధక శాఖ అధికారి మహేష్ ఆర్డబ్ల్యూఎస్ జెఈ కిషోర్ అన్ని శాఖల అధికారులు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆర్‌జెయుపి నాయకులు ఎస్టీయూలో చేరిక

## - ఎస్‌టియు అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, రఘుప్రసాద్, చంద్రమౌళి, ఎస్టీయూ నాయకులు



**రాయచోటి–సూర్య వాస్తవం :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించడానికి, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడడానికి, సేవలు అందించడానికి (ఎస్.టి. యు.ఏ.పీ) యూనియన్ మా సీనియర్లు స్థాపించడం జరిగిందని ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణములోని ఎస్‌టియు రీజియన్ కార్యాలయంలో బుధవారం జరిగిన రీజనల్ సమావేశం లో వీరబల్లి మండలం నందు గత 20 సంవత్సరాల గా ఆర్జేయుపి సంఘ పక్షాన ఉపాధ్యాయులకు సేవలు అందించిన శ్రీపురం వెంకట రమణ, నల్లబోతుల శ్రీనివాసులు రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఎస్‌టియు ఏపీలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి, రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఇద్దరిని ఎస్టియు నాయకులుగా గుర్తించి వారి సేవలు వీరబల్లి మండలం, రాయచోటి డివిజన్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు వినియోగించు కోవలసిందిగా ఈ సందర్భంగా అంకం శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పురం వెంకటరమణ, నల్లబోతుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్‌టియు సంఘం చేసే విద్యా ఉపా ధ్యాయ సేవలకు ఆకర్షితులం అయ్యి చేరడం జరిగింది అని సంఘ నియమ నిబంధనలకు, కట్టుబడి ఉపాధ్యాలకు సేవలందిస్తామని మాకు సాదర స్వాగతం పలికిన ఎస్‌టియు నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్ భాష, జిల్లా సిపిఎస్ కన్వీనర్ అంజాద్, డివిజనల్ కన్వీనర్ మురళి కుమార్, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి అజీజుర్ రెహమాన్ గోపికృష్ణ, వెంకట్ రెడ్డి, నాగరాజు, వెంకట సుబ్బయ్య, సుబ్బయ్య, సుబ్బారెడ్డి, శివశంకర్, శంకరెడ్డి ,ప్రదీప్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాలి

## - ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ

## - డాక్టర్ సంపత్ కుమార్



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 4 వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఆడ, మగ వ్యక్తులకు ఉచితంగా మీ ఇంటి వద్దకు వచ్చి క్యాన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకొని క్యాన్సర్ బాధనుండి తగ్గించుకోవచ్చుని, బి.మఠం పిహెచ్సి లో క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తించినట్లయితే దాని నివారణకు మందులు వాడి ఉపశమనం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ అశ్రద్ధ వహించకుండా ప్రభు త్వం అందిస్తున్న ఈ సేవలను సద్వినియోగం చేసుకుని మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్ మాధవనాయుడు, వెంకటరెడ్డి, ఎంపీహెచ్ఏ వీర జోత్స్న, విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బీజేపీలోకి 20 కుటుంబాలు చేరిక





**ప్యాపిలి – సూర్య వాస్తవం:** ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు దామోదర్ నాయుడు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, ఉపాధ్యక్షులు వెంకట రమణ ఆధ్వర్యంలో ప్యాపిలి పట్టణంలో బిజెపి కార్యాలయంలో 20 కుటుంబాలు బిజెపి లేకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణానికి చెందిన పూజారి శివ కేశవ, పలువురు యువకులు దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరారు. యువత పెద్ద సంఖ్యలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఒంటెద్దు కిరణ్, మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు కేసి మద్దిలేటి, వెంకటేష్, విజయభాస్కర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, రామచంద్ర నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో పూజారి శివ కేశవ్ తో పాటు సుమారు 20 కుటుంబాలు బీజేపీ కండువా కప్పుకొని పార్టీలోకీ ఆహ్వానించడం జరిగింది ప్యాపిలి మండలంలో బీజేపీ బలపడటానికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరింత మంది ప్రజలు పార్టీలో చేరే అవకాశం ఉందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏప్రిల్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్

## - బీసీ విభాగం యువనేత డక్కా రమేష్



**వేంపల్లె – సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలు నెంవేరుస్తూ వచ్చే ఏప్రిల్ మాసం నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ పథకం అమల్లోకి వచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం యువనేత డక్కారమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరమగ్గాలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించు కోవచ్చని వెల్లడించారు. ప్రస్తుతం 100 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అమలవుతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 1,03,534 చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరు తుందన్నారు. చేనేత కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు అన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో బీసీల సంక్షేమానికి, అభివృద్ధికీ ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు.

# శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామిని కలిసిన ఏసీ శంకర్ బాలాజీ



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల దేవస్థాన మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని కలిసి శాలువా తో సన్మానించిన కడప జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమి షనర్ శంకర్ బాలాజీ. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత బ్రహ్మంగారి దేవస్థానం జరిగిన అభివృద్ధి పనులను పర్యవేక్షించి... దేవస్థానంలో జరుగు హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు

**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో హుండీలను లెక్కించగా 30 లక్షల 94, వేల989రూ ఆదాయం వచ్చినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో 65 రోజులకు గాను హుండీ(8)ల లెక్కింపు జరిగినది అలాగే బంగారము 7 గ్రాములు, వెండి 221 గ్రాములు వచ్చిందని ఈ హుండీల లెక్కింపునకు కడప జిల్లా దేవ దాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ హాజర య్యారు. సేవ సమితి వారు చేత ఈ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. అలాగే భక్తులు, బ్యాంకు సిబ్బంది, మఠం సిబ్బంది ఉన్నారు.



# అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా తాము ప్రజల పక్షాన ప్రజలకు కావాల్సిన అభివృద్ధి చేసి చూపిస్తామంటున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు అన్నారు. పరిధిలోని సంబేపల్లి మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బుధవారం సోమవరం గ్రామం, దేవులంపేట ఎంపీపీ స్కూల్లో రూ.4 లక్షల నిధులతో నూతన బోరు మరియు మోటార్ బిగించి గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. గత ఎన్నో ఏళ్లుగా దేవలంపేట గ్రామంలో మంచినీటి సమస్య




ఉందని ఆ గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో వెంటనే బోరు వేయించి మోటార్ బిగించి గ్రామానికి నీటిసరఫరా చేశామన్నారు. నీటి సమస్య పరిష్కరించడంతో దేవళంపేట గ్రామ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**రాయచోటి నుంచి పెద్దబిడికి పెద్దబిడికి నుంచి పీలేరు వరకు బస్సు సౌకర్యం**

ఈ సందర్భంగా పలువురు బంజారి మహిళలు వారి సంప్రదాయ దుస్తులు ధరించి మంత్రి రాయచోటి నుంచి పెద్దబిడికి, పెద్దబిడికి నుంచి పీలేరు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని మంత్రిని కోరారు. దీంతో వెంటనే మంత్రి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని వారికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.



## "ఇంపీనిటీ" ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

**కడప - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా సరళమ్మ కడప సాక్షి సర్కిల్ పరిధిలో గల ఇన్ఫినిటీ ఫ్యామిలీ రెస్టారెంట్, కాఫీ షాప్‌ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్వాలిటీ, శుభ్రత తో రుచికరమైన అన్ని రకాల వంటలు అందించడంలో ఇన్ఫినిటీ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమానులు అన్ని మెలకువలు జాగ్రత్తలు పాటిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా సరళమ్మ అన్నారు. నాణ్యతకు రుచికి ఈ రెస్టారెంట్ పేరు తీసుకు రావడమే కాకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా రేట్ల తోనే మంచి భోజనాన్ని అందించాలని ఆమె రెస్టారెంట్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఆవుల పవన్ కుమార్ రెడ్డి, ఆరు మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం మండలంలో బుధవారం నాడు రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీలను నిర్వహించారు. మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల కస్తూరిబా గాంధీ పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వివిధ రేషన్ షాపులను వారి తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చేటువంటి నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు అందించాల్సిన మెనూ తప్పనిసరిగా పాటించాలని అలా ప్రభుత్వ నిబంధనలను పాటించని వారిని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అధికారులకు తెలియజేశారు. అనంతరం వనిపెంటలోని గురుకుల పాఠశాలను సందర్శించి భోజనంలోని నాణ్యతను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనాన్ని సరఫరా చేస్తున్నారో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## తిరుమల లడ్డూ నెయ్యి వివాదంపై

# వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదా?

- తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన పాపం నుంచి వైసీపీ తప్పించుకోలేరు!
- పాలు, పెరుగు-వెన్నల గుణాలు లేవని ఎన్‌డీడీబీ పరీక్షలు
- ఎన్‌డీడీబీ--సిట్ నివేదికలు స్పష్టమైనా తప్పును ఒప్పుకోని నేతలు
- ప్రజలు గమనించారు - ప్రజలే తీర్పు ఇచ్చారు
- తప్పును ఒప్పుకోకుండా కూటమిపై దుష్ప్రచారం
- ఉయ్యాల ప్రవీణ్ ఆగ్రహం



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** పవిత్రమైన తిరుమల శ్రీ వెంకటే శ్వర స్వామి లడ్డు తయారీలో ఉపయోగించిన నెయ్యి వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదానికి సంబంధించి అన్ని ఆధారాలు బయటప డినప్పటికీ, ఆ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాక పోవడం అత్యంత దురదృష్టకరమని నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్ విమర్శించారు. తిరుపతి జిల్లా నాయుడు పేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తిరుమల లడ్డు అపవిత్రం చేసిన పాపం నుంచి వైసీపీ ఎట్టి పరిస్థితు ల్లోనూ తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఎన్‌డీడీబీ పరీక్షా నివేదికలు, సిట్ దర్యాప్తు రిపోర్టులు అన్నీ స్పష్టంగా ఉన్నా, తప్పును ఒప్పుకోవడంలో వైసీపీ నాయకులు వెనుకాడుతున్నారని మండిపడ్డారు. ఎన్‌డీడీబీ పరీక్షా నివేదికల ప్రకారం తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో పాలు, పెరుగు, వెన్న వంటి సహజ గుణాలు పూర్తిగా లేవని తేలిందని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదని, పూర్తిగా రసాయనాలతో తయారు చేసిన కృత్రిమ నెయ్యినే అప్పటి వైసీపీ ప్రభుత్వం టీటీడీకి సరఫరా చేసిందన్న విషయం సిట్ నివేదికలోనూ స్పష్టంగా నమోదు అయిందన్నారు. ఈ అంశాన్ని పూర్తి ఆధారాలతోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల ముందుకు తీసుకువచ్చారని, అయినప్పటికీ వైసీపీ నాయకులు నిజాలను వక్రీకరించి కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై అబద్ధపు దుష్ప్రచారాలు చేయడం అత్యంత బాధాకరమని వ్యాఖ్యానించారు. తమ హయాంలో జరిగిన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తు చేశారు. చేసిన తప్పును ఒప్పుకుని పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. లేకపోతే ప్రజలే మరోసారి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంపై పోలీస్ కంప్లైంట్లు ఇవ్వడం ద్వారా నిజాలు దాచలేరని, మీరు చేసిన పాపం మీ మనసాక్షికే తెలుసని అన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజకీయ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నాలు మానేసి, ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వైసీపీకి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుని పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హితవు పలికారు.

## విద్యార్థిని ఆత్మహత్య

**- హాస్టల్ గదిలో ఉరి... నర్సింగ్ విద్యలో విషాదం**
**- సిబ్బంది వేధింపులే కారణమా?**
**- కళాశాల సిబ్బంది వేధింపులపై అనుమానం**



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** తిరుపతిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. హోటల్ బ్లిస్ సమీపంలోని బాలాజీ నర్సింగ్ హాస్టల్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఎస్బిఐ కాలనీలోని ప్రవీణ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో కార్డియాలజీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పెళ్లకూరు మండలం శిరసనంబేడు గ్రామానికి చెందిన రమణయ్య కుమార్తె భీష్మాంజలి (19)గా మృతురాలిని పోలీసులు గుర్తించారు. కళాశాలకు వెళ్లకుండా హాస్టల్‌లో ఒంటరిగా ఉన్న సమయంలోనే ఆమె ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. చాలాసేపటి వరకు గది తలుపు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన హాస్టల్ సిబ్బంది తలుపు తెరిచి చూడగా, విద్యార్థిని ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. కళాశాల సిబ్బంది వేధింపుల కారణంగానే భీష్మాంజలి ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఈస్ట్ ఎస్సై హేమాద్రి విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. సంఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విద్యార్థిని మృతితో కళాశాల వాతావరణం విషాదంగా మారింది. న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఘనంగా మొబిలైజేషన్ ముగింపు

**- ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల - సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్ " ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా సాయుద బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పెరేడ్ కమాండర్ బాబు కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ కవాతులో ఉన్న బలగాలను పరిశీలించరు. ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యాక్రమంలో పాల్గొన్న కానిస్టేబుల్ నుండి ఆఫీసర్ అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. మొబలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీఫ్రెష్మెంట్ కోర్స్ లాంటిదని మీద్దైనందిన విధులలో మెరుగు పరుచుకు నేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో, చట్ట పరిదిలో జరుగుచున్న మార్పులు శాంతిభద్రతలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహి ంచాలన్నారు. పోలీస్ ఉద్యోగం అనేది ఒక ప్రత్యేక మైందన్నారు. అంతేకాక ప్రమాదంతో కూడుకున్నదని విధులు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ మనల్ని గమని స్తుంటారు. కావున జాగ్రత్తగా విధులు నిర్వహిం చాలన్నారు. మీరు నిర్వహించే విధులలో అనగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, పికెట్ డ్యూటీ, బందోబస్తు విధులు, మాబ్ కంట్రోల్ ఇలా ఎలాంటి విధులు నిర్వ హించిన చట్టానికిలోబడి జాగ్రత్తగా నిర్వ హించాల న్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే అది మీ ఉద్యోగాన్ని మరియు జీవితాన్ని ప్రమాదంలోకి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందన్నారు. మీరందరూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మీకుటుంబాన్ని మీవ్యక్తిగత ఆరో గ్యాన్ని కాపాడుకొంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ మొబిలైజేషన్‌లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింద న్నారు. సాయుద పోలీసు బలగాలు, బి.డి టిమ్, ప్రిజనర్స్ ఎస్కార్ట్, స్పెషల్ పార్టీ, డ్రైవర్స్, తదితర సిబ్బంది తమకు కేటాయించిన విధుల్లో నైపుణ్యాన్ని పలు మెళకువలు అదికారుల ద్వారా నేర్చుకోవడం జరిగిందన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమంలో జిల్లా పోలీసు శాఖ అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వృత్తి పరంగా ఏదైనా సమస్య ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా, సూర్య మౌళి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో

# జగన్ రెడ్డి వందలకోట్లు స్వాహా

- పోతిపాడు సందర్శించడానికి ఏమి అభివృద్ధి చేశారని...
- రాయలసీమ ద్రోహులు వైసీపీ నాయకులు
- ధ్వజమెత్తిన విప్ కాలవ



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను అత్యంత వివాదాస్పదంగా మార్చి, సీమ ప్రయోజనాలకు శాశ్వతంగా గండి కొట్టిందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. రాయదుర్గంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... రాయలసీమకు మిగులు జలాల ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీరామారావేనన్నారు. వరద జలాల ఆధారిత ప్రాజెక్టు ద్వారా సీమ కరువును శాశ్వతంగా రూపుమాపవచ్చని తొలిసారి ఆయన ఆలోచించారన్నారు. ఫలితంగా హంద్రీనీవా, గాలేరు నగరి, తదితర ప్రాజెక్టులకు ప్రాణం పోశారన్నారు. అలాగే చెన్నైకి తాగునీటి సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో తెలుగుగంగ పథకాన్ని చేపట్టారన్నారు. ఈ మూడు ప్రాజెక్టులు చేపట్టకపోయి ఉంటే రాయలసీమ పరిస్థితి అత్యంత ఘోరంగా ఉండేది అన్నారు. ఎక్కడో కురిసిన వర్షపు నీటిని ఈ ప్రాజెక్టుల ద్వారా తీసుకొచ్చి నేడు రాయలసీమలో వేసవి కాలంలో సైతం చెరువులు నింపామన్నా, భూగర్భ జలాలు పెరిగాయన్నా అందుకు అధ్యుడు ఎన్టీఆర్ కాగా ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఇది ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఘనంగా, గర్వంగా చెప్పుకునే విషయమన్నారు. రాయలసీమ కరువు, వెనుకబాటుతనాన్ని రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్న పార్టీలు నాడు కాంగ్రెస్ నేడు వైసీపీ లేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల నాయకులు రాయలసీమకు చేసిన ద్రోహం అంతా ఇంత కాదన్నారు. మీరు ఏమి చేశారని పోతిరెడ్డి పాడుకు సందర్శన పెడతారని వైసీపీ నేతలను కాలవ నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్మోహన్ రెడ్డి వందల కోట్ల రూపాయలు స్వాహా చేశారని చెప్పుకోవడానికి పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కేవలం జగన్మోహన్ రెడ్డి దోపిడీ చేయడానికి ఈ ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పుకోవడానికి వెళుతున్నారా అని ధ్వజమెత్తారు. ఏమి చేశారని మీరు రాయలసీమ పేరు ఎత్తుతారు..? ఈ ప్రాంతం గురించి మాట్లాడతారన్నారన్నారు. ఈ ప్రాజెక్టుకు 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అభ్యంతరాలు చెప్పినా మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2024 వరకు ఎందుకు అనుమతులు తెప్పించలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. నికర జలాల ఆధారిత తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మతులు కూడా పట్టించుకోని నాటి జగన్ ప్రభుత్వం, హంద్రీనీవాకు కనీసం విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని వారు రాయలసీమకు అదనంగా చుక్క నీరు ఇవ్వలేని అసమర్థత మీది కాదా ..? అని నిలదీశారు. ఇలాంటివారు నేడు రాయలసీమ గురించి మాట్లాడుతుంటే..! చంద్రబాబు నాయకత్వంలో 2014 నుండి ఐదేళ్ల తో పాటు ప్రస్తుత ఏడాదిన్నర పాలనలో సుమారు రూ.20వేల కోట్ల రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయగా, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల దరిద్ర పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తపరిచారు. దీన్నిబట్టి ఎవరికి రాయలసీమ పైన ప్రేమ ఉంది..? ఎవరు రాయలసీమ ప్రయోజనాలు కాపాడుతున్నారు..? ఎవరు రాయలసీమ ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు.?

ఒకసారి సీమ ప్రజానీకం ఆలోచించుకోవాలన్నారు. వైసీపీ పార్టీ నాయకులు ప్రాంతాలు, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి కేవలం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి నీచ, దౌర్భాగ్య,రాజకీయ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయలసీమ ప్రజానీకానికి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో

# కేటగిరీల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జాతీయ, రాష్ట్ర రహదారుల పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమాం



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో కేటగిరీల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జాతీయ, రాష్ట్ర రహదారుల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... మదనపల్లి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ, రహదారులు, భవనాల శాఖ, జాతీయ రహదారుల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ప్రజా ఆరోగ్య ఇంజనీరింగ్ తదితర ఇంజనీరింగ్ శాఖల పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖపై సమీక్ష సందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖ జిల్లా అధికారి... ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి యోజన, ప్రధానమంత్రి కుసుం, ఆర్ డి ఎస్ ఎస్ తదితర కార్యక్రమాల కింద చేపడుతున్న పనులపై జిల్లా కలెక్టర్కు వివిధ అంశాలను వివరించారు. ఎస్సీ ఎస్టీ కేటగిరి వారికి సంబంధించి జిల్లాలో 12242 రిజిస్ట్రేషన్ లను స్వీకరించామని వీటి పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలుపగా, జిల్లా కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ లతో మాట్లాడి వెంటనే సోలార్ ప్యానల్ లను ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. జూనియర్ లైన్మెన్ లకు లక్ష్యాలను నిర్దేశించి నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పీఎం కుసుం పథకంలో జిల్లాలోని అన్ని మండలాలను సమీక్షించుకొని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఎస్ఎస్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని గ్రామాలకు 24 గంటల విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ ఫీడర్ల నిర్మాణం జరుగుతోందని విద్యుత్ శాఖ అధికారి జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ.. వచ్చే పది రోజులలో పూర్తి చేయవలసిన లక్ష్యాలను నియోజకవర్గాల వారీగా అధికారులకు కేటాయించారు.

రహదారులు, భవనాల శాఖపై సమీక్ష సందర్భంగా ఆ శాఖ జిల్లా అధికారి అన్నమయ్య జిల్లాలో మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి, రాయచోటి, పుంగనూరు, నియోజకవర్గాలకు సంబంధించి ఈ నెల చివరిలోగా 1652 కిలోమీటర్లలో గుంతలు లేని రహదారులు, రహదారుల పునరుద్ధరణ తదితర రహదారుల పనులను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరు నియోజ కవర్గంలో కలకడ-గుర్రంకొండ రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ పనులను ఈనెలఖరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తంబ ళ్లపల్లి నియోజకవర్గానికి సంబంధించి నిమ్మనపల్లి-వాయల్పాడు-గుర్రంకొండ-గాలివీడు రహదారి పనులను వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రాయచోటి నియోజకవర్గం సంబంధించి నిమ్మనపల్లి-వాయల్పాడు గుర్రంకొండ-గాలివీడు రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్కు వివరించారు. పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి పుంగనూరు-సంకరాయలపేట, కలికిరి-సదుం రహదారి పనులను వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నిర్మిస్తున్న కమ్యూనిటీ పారిశుద్ధ్య కేంద్రాలు, జలజీవన్ మిషన్ పథకంలో వాటర్ గ్రిడ్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ఆరోగ్య ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష సందర్భంగా ఆ శాఖ జిల్లా అధికారి, మదనపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద వివిధ రకాల పనులను చేపట్టామని జిల్లా కలెక్టర్కు వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత పనులను కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ పై సమీక్షిస్తూ.... ప్రధానమంత్రి ఉష, కేజీబీవీ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, వెనుకబడిన తరగతుల పాఠశాలలలో చేపట్టిన వివిధ రకాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

# త్యాగరాజ సంకీర్తనలకు

# సాయినాథ శర్మ చేయూత



**కడప – సూర్య వాస్తవం :** పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు గ్రామంలో నిర్వహించే త్యాగరాజ సంకీర్త నలకు వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కాశీబట్ల సాయినాథ్ శర్మ తన వంతు సాయంగా బుధవారం 20 వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు. ప్రకటించిన ఈ విరాళాన్ని పెండ్లిమర్రి మండల వైకాపా నాయకులు రాళ్లపల్లి బాలకృష్ణారెడ్డి, అబ్బిరెడ్డి మాధవరెడ్డి, రేపల్లె పంగా శివ, వెల్లటూరు ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా నాయి బ్రాహ్మణుల సంఘం సభ్యులు నల్లబల్లె బాలచంద్ర, నాగేంద్ర, చంద్రబాబు, నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ... త్యాగరాజ సంకీర్తనలకు సంబంధించి తమ సాధకబాధలు తెలుసుకొని సాయినాధ శర్మ వెంటనే తమకు ఆర్థిక సహాయం చేసినందుకు నాయి బ్రాహ్మణుల సంఘం తరఫున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి ఎద్దుల రాతి దూలం లాగుడు పోటీలు

- ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో శ్రీ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎద్దులు రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొండపాడు గ్రామస్తుల, ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్ నియోజక వర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి మరి యు పామిడి ఇన్చార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ హాజరవడం జరిగింది. మొదటగా గుమ్మనూరు ఈశ్వర్‌కి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గుమ్మనూ రు ఈశ్వర్ రాష్ట్రస్థాయి రాతి దూలం లాగుడు పోటీలను రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ప్రాచీన పద్ధతులను పాటిస్తూ తొండు పాడు గ్రామంలో ఈ రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించడం ఎంతో సంతో షంగా ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం ఎంతో ఆనందంగా ఉందని తె లిపారు రాతి దూలం పోటీలలో గెలుపొందిన జతలకు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఒక లక్షా వెయ్యి నూట16లు మొదటి బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో తొండ పాడు గ్రామ ప్రజలు మరియు గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం ప్రభుత్వ హాస్పిటల్‌లో క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని గుత్తి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప అన్నారు. గుత్తి ప్రభుత్వాసుపత్రిలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇటీవల కా లంలో క్యాన్సర్ విపరీతంగా వ్యాప్తి చెందుతున్నదన్నారు. మొదట్లోనే గుర్తిస్తే నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. డాక్టర్ రా జేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన కూటమి ప్రభుత్వం

- పట్టాల పంపిణీ విజయవంతం చేయండి
- లబ్ధిదారులు, ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

**రాయదుర్గం – సూర్య వాస్తవం :** నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపు 3,000 మందికి పైగా ఇళ్ల స్థలాల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేదీన (గురువారం) ఈ కార్యక్రమం నిర్వహించబోతునామన్నారు. అధికారులు, లబ్ధిదారులు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# మాలెమ్మ దేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

- నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**రాయదుర్గం– సూర్య వాస్తవం:** మండల పరిధిలోని జాజుర్ కల్లు గ్రామంలో మాలెమ్మ దేవి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి పాల్గొన్నాని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి, ప్రకృతి కరుణించి రైతులకు పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేశామన్నారు. దేవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్ రెడ్డి టిడిపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## పత్తికొండ కోర్టులో జరిగిన సంఘటనపై...

# ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు

### -బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం:** పత్తికొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో జరిగిన సంఘటనపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో పిల్ దాకలైందని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు తెలిపారు. బుధవారం పత్తికొండ బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025 డిసెంబర్ 24వ తేదీ లొంగిపోయేందుకు వచ్చిన చిప్పగిరి మండలం, దేగులపాడు గ్రామానికి చెందిన శివయ్య అనే వ్యక్తిని చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలు సతీష్ కుమార్, విజయ్ కుమార్ కాలర్ పట్టుకొని లాకెళ్లడం జరిగిందని వివరించారు. ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు నిరసనలు, ధర్నాలు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం న్యాయవ్యవస్థను కాపాడాలని, పోలీసుల అరాచకాల అరికట్టాలని కోరుతూ బుధవారం పిటిషనర్ తరపున న్యాయవాదులు బి.ఆదినారాయణ, చలసాని వెంకట్‌లు పిల్ దాఖలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా కోర్ట్ హాల్ లోపల ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం చట్టబరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రంలోని ఏ కోర్టులోనైనా సంబంధిత మేజిస్ట్రేట్ లేదా జిల్లా జడ్జి అనుమతి లేకుండా ఎవరిని పోలీసులు అదుపు లోకి తీసుకోకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాదులు పిటీషన్ లో ప్రధాన డిమాండ్ చేశారని వివరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కృష్ణయ్య, శేఖర్, మహేష్, శ్రీనివాసరెడ్డి, దామోదరచారి, లక్ష్మణస్వామి నాయుడు, సుధాకృష్ణ, మునయ్య, అరుణ్, వీరస్వామి, సాంబ, రజాక్, ప్రవీణ్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## రీ సర్వేలో తప్పులుంటే ఈకేవైసీ తప్పనిసరి



**పామిడి –సూర్య వాస్తవం :** పామిడి మండలంలో ఎద్దులపల్లి, నెమల్లపల్లి, పొగురూరు, తంబాలపల్లి, నాలుగు గ్రామాల రైతులు రీ సర్వే గ్రామాలలో గల రైతులు మీ ఖాతా నంబర్లు ప్రకారంగా సర్వే నంబర్లు, వాటి విస్తీర్ణములు ఏవైనా తేడాలు వుంటే గుర్తించి గ్రామ రెవెన్యూ అధికారి వద్ద గల ఆధారాలతో సరి పోల్చుకొన వలెను, సరైనవి కాని యెడల వివరాలను గ్రామ రెవెన్యూ అధికారికి అని తెలియజేయాలి. ఇందుకు గాను మీ వద్ద పట్టాదారు పాసు పుస్తకం ఆధార కార్డు పాఎస్ పోర్టు సైజ్ ఫోటోతో అందరూ హాజరై ఈ కేవైసీ చేయించవలసిందిగా ఎమ్మార్వో షర్మిల తెలియజేశారు.

## సర్పంచ్ మల్లికార్జున జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** డి హీరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామ సర్పంచ్ మల్లికార్జున జన్మదిన వేడుకల్లో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ మల్లికార్జునకు జన్మదిన శుభాకాంక్షలు కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. బిజెపి నాయకులతో కలిసి సర్పంచ్ మల్లికార్జున కు ఘన సన్మానం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓనర్ స్వామి తిమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి కళ్యాణ్ నాగరాజు కళ్లెం సురేష్, గొల్ల సురేష్, కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దమాంబ దేవి రథోత్సవం

**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** శ్రీ మద్దమాంబ దేవి రథోత్సవం తిరుణాల సందర్భంగా ముందుగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తో పాటు ఎస్ఈసీ సభ్యులు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు, మద్దికెర ఎంపీపీ, మండల కన్వీనర్, జడ్పీటీసీ తదితర నాయకులు అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయి సీనియర్ ఒంగోలు ఎద్దుల రాతిదూలం పోటీలను టెంకాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దికెర మండలం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, జిల్లా అనుబంధ కమిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

- మోహన్ బాబు ఫోటోలను దగ్ధం చేసిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు
- మోహన్ బాబు యూనివర్సిటీని సీజ్ చేయాలి
- వినాయక సర్కిల్‌లో నిరసన తెలియజేసిన విద్యార్థి యువజన సంఘాలు
- యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకులపైన దాడి చేయడం సిగ్గుచేటు?





**రాయదుర్గం – సూర్య వాస్తవం:** తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్. నాయ కులతో పాటు ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళు న్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబం ధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘ టనకు బాధ్యులైన మోహన్ బాబును కేసులు నమోదు చేయడమే కాకుండా అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించాలి . గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో నిన్నటి రోజున తిరుపతి కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేసి వెళ్తున్న అనంతరం నాయకులను వారి ద్విచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు.. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారలోకేష్ గారు మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత అక్రమాలు అన్యాయాలు జరుగుతున్న దేనికి స్పందిచడం లేదో సమాధానం చెప్పాలి. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటన పైన పూర్తి బాధ్యత తీసుకొని విచారణ చేసి మోహన్ బాబు యూనివర్సిటీని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకులపైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ వలి. సచిన్. అజయ్ మారుతీ శంకర్. సురేష్. దినకర్. నాయకులు తరుణ్. రాజు. మున్నా. బాను.కుమార్నాయక్. నాగయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ హోల్డ్ భూములపై

# ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి

- కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా ఫ్రీ హోల్డ్‌పై ఎలాంటి స్పందన లేకపోవడం పలువురిలో చర్చనీయాంశం!
- సీఎం గారు ఇప్పుడైనా ఫ్రీ ఓల్డ్ వదిలి రిజిస్ట్రేషన్లు వెంటనే జరిగేలా చూడండి
- లేనట్లయితే ఆత్మహత్యలే అంటున్న పలువురు





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపడంపై అటు రైతులు ఇటు రియల్ ఎస్టేట్ దారుల్లో చాలా వరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వారు వాపోతున్నారు. గత ప్రభుత్వం రైతులకు కాస్తో కూస్తో మేలు చేసేందుకు 20 సంవత్సరాల ముందు గల భూములన్నిటిని ఫ్రై హోల్డ్ కింద చేర్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే వారి కుటుంబం ఆర్థికంగా ఉండేందుకుగాను అటు రైతులు భూములు అమ్ముకోవడం ఆ భూములను రియల్ ఎస్టేట్ దారులు కొనీ విక్రయించుకుంటూ లావాదేవీలు చేసుకునే సమయంలోనే కూటమి ప్రభుత్వం వచ్చి ఆపివేయడం దీంతో రెండేళ్లు ముగుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలువురిలోనూ తీవ్ర నిరాశ మొదలైంది. కొట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వందల ఎకరాలలో ఈ ఫ్రీ ఓల్డ్ భూములపై వ్యాపారం కొనసాగినప్పటికీ కొందరు భూములను విక్రయించుకోగా మరికొందరు ఆ భూములలో వెంచర్లు వేసు కొని బిట్లు రూపంలో అమ్ముకొని ఉండగా అన్నీ కూడా ఒకసారిగా రిజిస్టర్ లుకాకుండా స్తంభించి పోవడంతో ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ ఎప్పుడు వదులుతుందా అన్న కొండంత ఆశలతో ఎదురుచూస్తున్నామని రైతులు రియల్ ఎస్టేట్ దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సీఎం గారు కాస్త చొరవ తీసుకొని ఫ్రీ హోల్డ్ పై దృష్టి సారించి ఫ్రీ హోల్డ్ భూముల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకుగాను వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేనట్లయితే తాము ఆత్మహత్యలు కూడా చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నామంటూ పలువురు రైతులు రియల్ ఎస్టేట్ దారులు వాపోతున్నారు.

## విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

### - పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలోని ఎంపీ యుపి సెంట్రల్ స్కూల్‌ను ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, గ్రంధాలయ జిల్లా చైర్మన్ తుగ్గలి నాగేంద్ర జిల్లా ఉపాధ్యక్షులు సందర్శించారు. ముందుగా పాఠశాలల్లోని సరస్వతి విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాలలో విద్యాబోధన, మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించిందని అన్నారు. విద్యార్థులతో ఎమ్మెల్యే ముచ్చటించి విద్యాబోధన,మౌలిక సదుపాయాలు ఆహార నాణ్యత, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేకు కానుకగా వచ్చిన నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మయ్య చౌదరి, పర్లా శ్రీనివాసులు, ముత్యాల తిరుపాలు,మండల విద్యాశాఖ అధికారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలమ్మ దేవి జాతరలో బిజెపి ఉపాధ్యక్షులు

### - దేవి మాతకు ప్రత్యేక పూజలు చేసిన కాపు

### - నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలి : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**రాయదుర్గం – సూర్య వాస్తవం :** డి హిరెహాల్ మండలం, జాజుర్కల్లు గ్రామంలో మాలెమ్మ దేవి జాతరలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. దేవి మాతకు ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, బళ్లారి మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులతో పాటు ఆధ్యాత్మిక కార్య క్రమంలో ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... జాజురుకల్లు గ్రామంలో మాలెమ్మ జాతర ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో చేయడం, పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు కలిసి చేయడం శుభశకునం అని కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దేవి మాత జాతర కార్యక్రమానికి బళ్లారి మాజీ శాసనసభ్యులు గాలి సోమశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉన్నోడు స్వామి రాళ్ల తిమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి తిమ్మారెడ్డి గొల్ల సురేష్ వెంకటేష్ రెడ్డి కళ్లెం సురేష్ కళ్లెం నాగరాజు కాసిం పీరా గిరేష్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.





# వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర దిశగా కేంద్ర బడ్జెట్

**కుప్పం- సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరుదైన ఖనిజాల అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన కృషి 'కేంద్ర బడ్జెట్ 2026--27'లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ బడ్జెట్ 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా, ముఖ్యమంత్రి ఆకాంక్షించిన 'స్వర్ణాంధ్ర--2047' దిశగా అడుగులు వేస్తోందన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏడీబీ నిధుల ద్వారా రూ. 1,088.91 కోట్లు, సమీకృత పట్టణాభివృద్ధికి రూ. 452.09 కోట్లు కేటాయించడం చంద్రబాబు సాధించిన భారీ విజయమని అభివర్ణించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్రం కొత్త ఊపిరి పోసిందన్నారు. అరకులో ట్రెక్కింగ్, హైకింగ్ మార్గాలను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి



అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడమే కాకుండా, పులికాట్ సరస్సులో పక్షుల్ని వీక్షించేందుకు 'బర్డ్ వాచింగ్ ట్రైల్స్'కు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. మౌలిక వసతుల పరంగా పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజ్ కోసం రూ. 800 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ. 500.99 కోట్లు, రహదారులు-వంతెనల పునర్నిర్మాణానికి ఎన్డీబీ ద్వారా రూ. 100 కోట్లు సాధించి చంద్రబాబు తన మార్క్ చూపించారన్నారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టు రూ. 450 కోట్లు, విశాఖ పెట్రో యూనివర్సిటీకి గతంలో కంటే అధికంగా రూ. 302 కోట్లు కేటాయించడం విశేషమన్నారు. పారిశ్రామికంగా గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ. 1,000 కోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 100 కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. క్లస్టర్ స్థాయిలో మండలానికి రూ. 20 లక్షల చొప్పున 670 మండలాల్లో డీమార్ట్ తరహా కేంద్రాలు, కొబ్బరి, కోకో, జీడి మామిడి సాగుకు కేంద్ర సాయం లభించనుంది. విభజన కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి పదే పదే ప్రాజెక్టులు రాబట్టడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని చాటారని అన్నారు. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లాభపడిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు, కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటి స్థలాలపై క్షేత్రస్థాయి విచారణ

## - సర్వే నంబర్లు 40, 41 పట్టాదారులు విచారణకు హాజరుకావాలి: తహశీల్దార్ బ్రహ్మయ్య



**కనేకల్లు- సూర్య వాస్తవం:** కనేకల్లు మండల కేంద్రంలో ఉన్న సర్వే నంబర్లు 40, 41 పరిధిలోని ఇంటి స్థలాలకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన విచారణ ప్రక్రియలో భాగంగా, సంబంధిత పట్టాదారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసిల్దార్ బ్రహ్మయ్య బుధవారం స్పష్టం చేశారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ఆయా ప్లాట్ల వద్ద నేరుగా విచారణ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం కనేకల్లు తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో సర్వే నంబర్లు 40, 41లో జారీ చేసిన ఇంటి పట్టాలు రద్దు కావడంతో ఆ లేఅవుట్‌లోని ప్లాట్లు ఆక్రమణలకు గురవుతున్నాయని వివరించారు. ఈ ప్లాట్ల పై తమకు హక్కులు ఉన్నాయని చెబుతూ పలువురు ప్రజలు, ప్రజాసంఘాలు ప్రభుత్వానికి అర్జీలు సమర్పించారని తెలిపారు. రద్దయిన భూముల్లో ప్రస్తుతం ఎవరు నివసిస్తున్నారో, ఎవరు ఆక్రమణలో ఉన్నారో స్పష్టత కోసం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ విచారణలో భాగంగా సంబంధిత లబ్ధిదారులు తమ తమ ప్లాట్ల వద్ద హాజరై, తమ వద్ద ఉన్న పాత పట్టాలు, ఇతర ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించాలని సూచించారు. విచారణ సమయంలో లబ్ధిదారుల అభ్యంతరాలు, వినతులను నమోదు చేసి, అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం మాత్రమే అర్హులైన వారికి ఇంటి పట్టాలు జారీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని సంబంధిత పట్టాదారులు సద్వినియోగం చేసుకోవాలని, విచారణకు గైర్హాజరు అయితే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందీప్ మరియు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీజ ఆధ్వర్యంలో లక్పతి దీదీ నిర్వహణ





**శాంతిపురం - సూర్య వాస్తవం :** శాంతిపురం శ్రీజ పాల శీతలీకరణ పరిధిలో మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం లక్పతి దీదీ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో పాల బిల్లుల రూపంలో లక్ష రూపాయల పైగా ఆదాయం పొందుతున్న శ్రీజ మహిళా యజమానులను 40 మంది ఆహ్వానించి లక్పతి దీదీ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ లక్పతి దీదీ సమ్మేళన కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీజ సంస్థ అధికారులు తిరుపతి నుంచి జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. శ్రీజమహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి తిమ్మప్పసుర శ్రీజ మహిళా యజమానులతో మాట్లాడుతూ ప్రతి శ్రీజ మహిళా పాడి పరిశ్రమలో లక్షాధికారులుగా అభివృద్ధి చెందాలని వాటికి అనుగుణంగా ఆవుల పెంపకం పాల ఉత్పత్తిని అభివృద్ధి చేసుకోవాలని శ్రీజ మహిళా యజమానులకు తెలియజేశారు. శ్రీజ సంస్థ కుప్పం ప్రాంతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో శ్రీజ సంస్థ సొంతగా 47 ఎకరాలలో శ్రీజ క్యాటిల్ ఫీడ్, పౌడర్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి శ్రీజ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం కుప్పం ప్రాంతంలో అమలులో ఉన్న శ్రీజ మొబైల్ వెటర్నరీ క్లినిక్ (పశు సంచార వైద్యశాల) గురించి మరియు ఇండియన్ బ్యాంక్ ద్వారా సభ్యులకు కల్పిస్తున్న క్యాటిల్ లోన్స్,మదర్ డైరీ సహకారంతో తోతాపూరి మామిడి పండ్లు,బేబీ కార్న్ పంటలను నాణ్యత ఆధారంగా సేకరిస్తామని అన్నారు. దీని ద్వారా శ్రీజ మహిళా యజమానులకు అదనంగా ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అనంతరం శ్రీజ పాల సేకరణ విభాగ అధిపతి రాజేంద్రబాబు,శ్రీజ మహిళా యజమానులతో మాట్లాడుతూ పశు సంరక్షణలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పాల నాణ్యత పెరుగుదల దిశగా అడుగులు వేయాలని ఆవులకు శ్రీజ పశువుల దాణా, మినరల్ మిక్చర్, తప్పకుండా వాడాలని చెప్పారు. పాల నిర్మాతల అభివృద్ధి ప్రధాన అధికారి నిశాంత్ శ్రీజ మహిళా యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం పాడి పరిశ్రమలో పశువుల పెంపకం కోసం సాంకేతిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. దీనికోసం మిల్కింగ్ మిషన్స్,చాప్ కట్టర్స్ మరియు పశువుల షెడ్స్ అభివృద్ధి చేసుకొని శ్రీజలో ఉన్న 29,236 మంది లక్షాధికారులందరూ రాబోయే రోజుల్లో ఆర్థిక సంవత్సరానికి పాల బిల్లు రూపంలో కోటీ రూపాయలు తీసుకునే విధంగా అడుగులు వేయాలనీ కోరారు,శ్రీజ మహిళా యజమానుల ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇండియన్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ల సహకారంతో పశువుల కొనుగోలుకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం ఏరియా కోఆర్డినేటింగ్ ఆఫీసర్ రెడ్డెప్ప రెడ్డి, శాంతిపురం ప్రాంతం శ్రీజ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రెడ్డెమ్మ, పీఐబీ అధికారి రఘునాథ్ రెడ్డి, ఏరియా సూపర్వైజర్ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలి





**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** పత్తికొండ మండలం హోసూరు గ్రామంలోనీ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మార్వోని హోసూర్ జై భీమ్ యువసేన సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైభీమ్ యువసేన అధ్యక్షుడు ఎం.రమేష్, ఉపాధ్యక్షుడు బి. సుధాకర్, కె.రంగస్వామి, తారు, కార్యదర్శి జి.రమేష్, కార్యనిర్వక సభ్యులు పి.ధను, వై.బాలు,ఏ. రాజశేఖర్, ఏ.రాజు, ఏ.లక్ష్మన్న, ఆటో రమేష్, ఎల్.రంగనాథ్, అడవి రాముడు తధిదరులు పాల్గొన్నారు

# పెళ్లకూరు రాజకీయాల్లో కొత్త ఉత్సాహం

## - మండల అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సంచి కృష్ణయ్య



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** పెళ్లకూరు మండల రాజకీయాల్లో పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకొచ్చేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. పెళ్లకూరు మండల అధ్యక్షులుగా సంచి సంచి కృష్ణయ్యను రెండోసారి నియ మించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సంచి కృష్ణయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం స్థానిక రాజకీయాల్లో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా సంచి కృష్ణయ్య మాట్లాడుతూ, తనపై మరోసారి విశ్వాసం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పెళ్లకూరు మండలంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని చెప్పారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో కలుపుకుని పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ, అనుభవం కలిగిన నాయకుడిగా సంచి కృష్ణయ్య మరోసారి బాధ్యతలు చేపట్టడం పార్టీకి అదనపు బలమని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, పెళ్లకూరు మండలంలో పార్టీ పట్టు మరింత పెరగడానికి సంచి కృష్ణయ్య నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు అమరనాథ్, మదన్, స్వర్ణముఖి ఆయకట్టు చైర్మన్ దామెర్ల ప్రసాద్ నాయుడు, కోట రమేష్ యాదవ్, సిద్ధలయ్య నాయుడు, రాజారెడ్డి, వేణు రెడ్డి, చంద్ర, పరశురాం, టిడిపి నాయకులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొని సంచి కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరుకావడంతో కార్యక్రమం రాజకీయ ఉత్సాహంతో సాగింది.



# గంజాయి ముఠా గుట్టు రట్టు

## - 23 కేజీల గంజాయి స్వాధీనం...

## - మహిళ సహా ఐదుగురు అరెస్ట్



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు సెజ్ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను నాయుడుపేట పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహిళ సహా ఐదుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ వివరాలను డీఎస్పీ చెంచుబాబు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం నుంచి అక్రమంగా గంజాయిని తరలించి, నాయుడుపేట మండలం మేనకూరు సెజ్‌లో పనిచేస్తున్న కార్మికులకు చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్న ముఠాపై నిఘా పెంచి దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ కేసులో ఒడిశా నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న పింకీ అనే మహిళతో పాటు బీహార్, ఒడిశాకు చెందిన మరో నలుగురిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు. అక్రమంగా గంజాయి రవాణా, విక్రయాలు చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ చెంచుబాబు హెచ్చరించారు. గంజాయి విక్రయాలు లేదా సేవించడం జరుగుతున్నట్టు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో డీఎస్పీ చెంచుబాబు తో పాటు సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై భాను ప్రసన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం వ్యాపారులకు చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ విజ్ఞప్తి

**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) అభివృద్ధికి ధాన్యం వ్యాపారులు బాధ్యతాయుతంగా సహకరించాలని ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. బుధవారం నాయుడుపేట ఏఎంసీ కార్యాలయంలో స్థానిక ధాన్యం వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం విక్రయాలపై విధించే రెండు శాతం మార్కెట్ ఫీజును కచ్చితంగా చెల్లించాలని, అదే మార్కెట్ యార్డు మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. మార్కెట్ అభివృద్ధి వ్యాపారులకూ, రైతులకూ ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ధాన్యం వ్యాపారులు మార్కెట్ కమిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సానుకూలంగా తెలియజేశారు. అలాగే మార్కెట్ ఫీజు చెల్లింపులను సులభతరం చేయడానికి డిజిటల్ లావాదేవీల సౌకర్యం కల్పించాలని కోరారు. వ్యాపారుల అభ్యర్థనకు వెంటనే స్పందించిన చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట స్టేట్ బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఏఎంసీ కార్యాలయంలో క్యూఆర్ కోడ్ మిషన్‌ను ఏర్పాటు చేయించారు. దీని ద్వారా మార్కెట్ ఫీజు చెల్లింపులు మరింత సులభంగా, పారదర్శకంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )